
2లో

## కాలువలో గల్లంతై ముగ్గురు యువకులు మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 25 ఆదివారం సంపుటి : 28 సంచిక : 203

# ఆ విషయంలోనే కూటమిలో గొడవలు...!

## - అందుకే నామినేటెడ్ పదవుల భర్తీ ఆలస్యం



అగ్ని న్యూస్,అమరావతి (ఆగష్టు 24) : ఏపీలో కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల కోసం నేతలు ఎంతో ఆరాటంగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత... పదవులు దక్కుతాయని తెలుగుదేశం పార్టీ నేతలు గంపెడాశతో ఉన్నారు. ఇప్పటికే అధినేత చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ప్రసన్నం చేసుకునేందుకు నేతలు నానా పాట్లు పడుతున్నారు. ద్వితీయ శ్రేణి నేతల నుంచి టికెట్లు దక్కక భంగపడిన నేతలంతా ఇప్పటికే అధినేతను కలిసి పదవుల కోసం దరఖాస్తు చేసుకున్నారు కూడా. అవకాశం ఇవ్వాలని పార్టీ నేతలను కోరుతున్నారు కూడా. అయితే నామినేటెడ్ పదవుల ప్రకటనకు ప్రస్తుతం బ్రేక్ పడినట్లుగా తెలుస్తోంది. వాస్తవానికి నామినేటెడ్ పదవులు ఫలానా వారికే అంటూ సోషల్ మీడియాలో ఇప్పటికే రకరకాల జాబితాలు ప్రచారం అవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే...ఎవరికి నచ్చిన పేర్లు వాళ్లు రాసుకుని మరీ జాబితాలు రిలీజ్ చేస్తున్నారు. తమ అభిమాన నేతలకే ఫలానా పదవి అని కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇక మరికొందరైతే... జాబితా రిలీజ్ డేట్ కూడా ఫిక్స్ అనేస్తున్నారు. కానీ...రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవుల భర్తీ వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఇందుకు ప్రధానంగా ఎక్కువ పదవులు కావాలని బీజేపీ పట్టుబడుతోందని... అందుకే జాబితా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పదవులను అక్టోబర్ నెలలో భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ టీడీపీ కూటమిలో చర్చ జరుగుతుంది. ప్రస్తుతం భర్తీ చేసే నామినేటెడ్ పదవులకు బీజేపీ మోకాలు అడ్డు వేయడంతో చంద్రబాబు తాత్కాలికంగా వాయిదా వేశారనే మాట వినిపిస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో టీడీపీ-జనసేనలు సానుకూలంగానే ఉన్నా బీజేపీ మాత్రం తమకు ఎక్కువ ప్రాధాన్యత కావాలని పట్టుబడుతోంది. సీట్ల సర్దుబాటు సమయంలో ఇచ్చిన వాటితో సరిపెట్టుకున్నప్పటికీ... నామినేటెడ్ పదవుల విషయంలో మాత్రం వెనక్కి తగ్గకూడదని కమలం పార్టీ నేతలు భావిస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం పది అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో మాత్రమే బీజేపీ అభ్యర్థులు పోటీ చేశారు.ఇందులో 3 పార్లమెంట్ స్థానాల్లో కమలం పార్టీ వికసించింది. 3 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఓడింది. అయినా సరే... నామినేటెడ్ పదవుల కేటాయింపులో మాత్రం సింహభాగం కావాలనేది బీజేపీ నేతల మాట.మొత్తం అందుబాటులో ఉన్న పదవుల్లో తొలుత 30 నుంచి 50శాతం పదవుల్ని భర్తీ చేయాలని ఆ తర్వాత మిగిలిన పోస్టులు భర్తీ చేయాలని భావించారు. మొదట భర్తీ చేసే వాటిలో 50శాతం పదవుల్ని టీడీపీకి, 30శాతం జనసేనకు మిగిలినవి 2లో

# తాత్కాలిక బదీలీలల్లో అధికారుల లీలలు

## - లబోదబో అంటున్న ఉపాధ్యాయులు



అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 24):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన వర్క్ అడ్జస్ట్మెంట్ రసాభాసగా మారింది. ముఖ్యంగా మార్కాపురం డివిజన్లో పలు మండలాలలో పలుసార్లు వాయిదాపడుతూ అధికారుల ఒత్తిడి మేరకు వర్క్ అడ్జస్ట్మెంట్ ముగిసింది. ప్రభుత్వం ఇచ్చిన నియమావళిలో ఉపాధ్యాయుల విల్లింగ్ మేరకు వర్క్ అడ్జస్ట్మెంట్ జరుగుతుందనిస్పష్టంగా ఉంది. కానీ ఉపాధ్యాయులను ఒత్తిడి చేసి కొన్ని చోట్లకు పంపించినట్లుగా కొంతమంది ఉపాధ్యాయులు వాపోతున్నారు. 117 జీవోను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ జీవోలో ఉన్న అసంబద్ధమైనటువంటి నియమాల మేరకు వర్క్అడ్జస్ట్మెంట్ చేయడం జరిగింది.గతంలో ఎప్పుడూ కూడా వర్క్ అడ్జస్ట్మెంట్ లేదా డిప్యూటేషన్ కేంద్రీకృతస్థాయిలో జరగలేదు కేవలం మండల స్థాయిలో లేదా డివిజన్ స్థాయిలో జరిగేది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియ మొత్తం కేంద్రీకృతంగా జరిగింది.ఒకచోట ఉన్న నియమావళి మరొక మండలంలో కనిపించట్లేదు. ఒకళ్ళకు తెరుచుకున్నటువంటి స్కూళ్ళు,మరి కొంతమందికి తేరుచుకోవట్లేదు. ఉపాధ్యాయులు ఏదైనా అడగపోతే ఇది పైనుంచి వచ్చిన నియమావళి అని అధికారులు చెబుతున్నారు. కానీ కొంతమందికి వెసులుబాటు తోటి అవకాశాలు లభించాయి. ఇది ఏమిటి అని అర్థం కాకుండా ఉపాధ్యాయులు తలపట్టుకుంటున్నారు.ఇటీవల కాలంలోనే మండల విద్యాధికారులు,తమ పరిధిలోని పాఠశాలలలో అవసరాల మేరకు వర్క్ అడ్జస్ట్మెంట్ చేసుకుని ఉన్నారు. క్షేత్రస్థాయిలో వారు చేసుకున్న అడ్జస్ట్మెంట్ ఉపయుక్తంగా ఉన్నది కానీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేంద్రీకృత స్థాయిలో నియమావళిని రూపొందించి వర్క్ 2లో

## మోక్షగుండం టోల్గేట్ వద్ద ప్రమాదం



అగ్నిన్యూస్,బేస్తవారిపేట (ఆగస్టు24): బేస్తవారిపేట మండలం మోక్షగుండం టోల్గేట్ సమీపంలో శనివారం ప్రమాదం జరిగింది. ఓ కారుబైక్ ను తప్పించే 2లో

## కాలువలో గల్లంతై ముగ్గురు యువకులు మృతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, దర్శి (ఆగష్టు 24) : దర్శి బ్రాంచ్ కాలువలో ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు గల్లంతు అయ్యారు.దర్శి మండలం కొత్తపల్లి, కొర్లమడుగు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన ముగ్గురు స్నేహితులు ఈతకు వెళ్లి సాగర్ కాలువలో గల్లంతు కావడం ఆయా గ్రామాల్లో విషాదం నింపింది.వారిలో పోతిరెడ్డి లోకేష్ రెడ్డి మృతదేహం లభ్యం కాగా,మరో ఇద్దరి కోసం గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.గల్లంతయిన యువకులు కుందూరు కిరణ్ కుమార్ రెడ్డి, బత్తుల మణికంఠ రెడ్డిగా స్థానికులు చెప్తున్నారు.

## ఆ విషయంలోనే కూటమిలో గొడవలు...!

మొదటి పేజీ తరువాయి

బీజేపీకి ఇవ్వాలని ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనకు బీజేపీ విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. మరిన్ని పదవుల కోసం ఆ పార్టీ పట్టుబట్టడంతోనే నామినేటెడ్ పదవుల భర్తీ వాయిదా పడినట్టు తెలుస్తోంది. కీలకమైన టీటీడీ బోర్డు సహా పలు ప్రధాన పదవులను బీజేపీ నేతలు తమకు కావాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రస్తుతానికి ఈ పంచాయతీని పక్కన పెట్టాలని చంద్రబాబు భావించినట్లు సమాచారం. అందుకే... వ్యవస్థలను గాడీలో పెడుతున్నామని... ముందుగా పరిపాలనను పట్టాలెకిస్తున్నమనే మాటను చంద్రబాబు తరచూ వాడుతున్నారు. అధికారులను బదిలీ చేయడం... పైనే ప్రధానంగా ఫోకస్ చేశారు కూడా. నామినేటెడ్ పోస్టుల ప్రకటన వాయిదా పడినట్లు తెలియడంతో... ఆశావహులంతా కాస్త డీలా పడిపోయారు.

## తాత్కాలిక బదిలీలల్లో అధికారుల లీలలు

మొదటి పేజీ తరువాయి

అడ్జస్ట్మెంట్ చేయడం జరిగింది. నియమాలు ఎంతో సరళంగా ఉన్నప్పటికీ కిందిస్థాయి లో ఎంతో గందరగోళానికి దారి తీసింది.సమానమైనటువంటి రోలు ఉన్న పాఠశాలల్లో కొన్నిచోట్ల ఎక్కువ మంది ఉపాధ్యాయులను మిగులుగా చూపించడం, మరికొన్నిచోట్ల మిగులే చూపించలేదు. ప్రభుత్వ నియమావళి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచలేదు. యూనియన్ నాయకులు కూడా నియమావళి అర్థం కాక కేవలం బొమ్మలాగా చూస్తుండి పోయారు. ముఖ్యంగా కొంతమంది ఎస్జీటీలు డివిజన్ స్థాయి కూడా వెళ్ళిపోవాల్సి వచ్చింది. భాషా పండితుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది హిందీ, తెలుగు ఉపాధ్యాయులకు పని భారం విపరీతంగా పెరగనున్నది. కొన్ని పాఠశాలల్లో హిందీ,తెలుగు ఉపాధ్యాయులు 10కి పైగా సెక్షన్ లను డీల్ చేయవలసి ఉంటుంది.అధికారుల లీలలతో ఉపాధ్యాయులు ఉసూరుమంటున్నారు.

## మోక్షగుండం టోల్గేట్ వద్ద ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

క్రమంలో అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారందరూ సురక్షితంగా బయటపడ్డారు. బైక్ కూడా ప్రమాదం నుంచి తప్పించుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే కందుల ను కలిసిన పట్టణ ఎస్ఐ సైదు బాబు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగష్టు 24) : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని,పట్టణ ఎస్ఐ గా నియమితులైన సైదు బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్, శాంతి భద్రతల విషయం పై వారిరువురు చర్చించారు.

## విధుల్లో చేరిన ఎస్ఐ రవీంద్ర రెడ్డి



అగ్ని న్యూస్,బేస్తవారిపేట(ఆగష్టు 24) : బేస్తవారపేట మండల నూతన ఎస్సై గా నియమితులైన రవీంద్ర రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రవీంద్రారెడ్డి బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బేస్తవారిపేట కు బదిలీ అయ్యారు.





## రాచర్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు

అగ్ని న్యూస్,రాచర్ల (ఆగష్టు 24) : రాచర్ల మండల ఎస్సై గా కోటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రాచర్ల వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని చెప్పారు. నూతన ఎస్ఐ కి స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పోలేపల్లి వారి నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 24) : పట్టణంలోని బి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, హేమలతల మనుమడి నామకరణ మహోత్సవంలో మాజి శాసనసభ్యులు,మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, ఆయన సతీమణి దుర్గా కుమారి పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఫంక్షన్ లో తనను పలుకరించిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కమలా హైస్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగష్టు 24):స్థానిక జవహర్ నగర్ కాలనీ లో గల కమలా హైస్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 100 మంది పైగా విద్యార్థిని , విద్యార్థులు , గోపిక, చిన్ని కృషుని వేషధారణలతో అలంకరించారు. అదేవిధంగా పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ పవన్ కుమార్ దంపతులు విచ్చేసి విద్యార్థులకు శ్రీ కృష్ణుని గొప్పతనం, మానవతా విలువల గురించి వివరించి విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యమ్.పి. పుల్లయ్య కృష్ణతత్వం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ సాయి బాలాజీ లో కృష్ణాష్టమి వేడుకలు





అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు24): పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పి ప్రకాశరావు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ మస్తాన్వలి, ఇన్చార్జి కృష్ణవేణి సుభాషిని ఉపాధ్యాయులు పిల్లలతో కృష్ణుడు రాధా గోపిక వేషాలు వేయించి తల్లిదండ్రుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు తదనంతరం తల్లిదండ్రుల సహాయ సహకారాలతో ఉట్టి కొట్టించారు. పిల్లలను అందంగా తయారు చేసిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలలో పిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు తల్లిదండ్రులు వారి సంతోషాన్ని వెలిబుచ్చారు.

## వాసవి విద్యానికేతన్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 24): స్థానిక వాసవి విద్యానికేతన్ నందు ప్రిన్సిపల్ డైరెక్టర్ కె రంగయ్య ఆధ్వర్యంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సరీ ఎల్కేజీ, యూకేజీ, పిల్లలు గోపికలు కృష్ణుని వేషధారణలో మురిపించారు. చిన్న పిల్లల కృష్ణుని నృత్యాలతో బృందావనం నే తిలకించేలా చేశారు. కృష్ణుని లీలలు ఆ లీలల్లో దాగున్న మర్మాలు అన్ని వివరంగా రంగయ్య పిల్లలకు తెలిపారు. ప్రతి తరగతి విద్యార్థిని విద్యార్థులతో ఉట్టి కొట్టించి పిల్లలను అలరించారు. ఈ వేడుకలలో తల్లిదండ్రులు పాల్గొని వారి నృత్యాలను ఉట్టి కొట్టడం మరి కొన్ని కార్యక్రమాలను చూసి ఆనందం వ్యక్తపరిచారు. మిగతా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నూతన మున్సిపల్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఆగస్టు 24): మున్సిపల్ ఆఫీసులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ డి.వెంకట దాస్ ను, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాములపల్లి వెంకటసుబ్బయ్య ,పాముల శ్రీకాంత్ మొదలైన వారు పాల్గొన్నారు.

## కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 24): జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ తరపున 14న జరగబోయే గిద్దలూరు కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అధ్యక్షులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్ట వలసినదిగా తెలియజేశారు.ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్య పూర్వకముగా తమ కేసులను రాజీ చేసుకుని, పల్లెలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించ వలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిబి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ ఇరు పార్టీలు పరస్పరం ఒకరి మీద మరొకరు ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ చేయడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని కావున, కక్షిదారులు ఈ అవకాశమును వినియోగించుకుని తమ తమ కేసులను రాజీ చేసుకోవలసినదిగా తెలియజేశారు.సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు,బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులు మరియు బిఎస్ఎన్ఎల్ ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించు కోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ ఇన్స్పెక్టర్ కే .సురేష్ గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి. ఫణికుమార్ ,కోమరోల్ యస్.ఐ కె.మధుసూధన రావు కంభం ఎస్సై బి. నరసింహారావు రాచర్ల, బేస్తవారిపేట ఎస్సైలు అర్ధవీడు హెడ్ కానిస్టేబుల్, కోర్టు కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాకినేని ఆధ్వర్యంలో విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



అగ్నిన్యూస్, పొదిలి(ఆగస్టు24):కాటూరి వారి పాలెం గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమరసింహ ఆధ్వర్యంలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కందుల విగ్నేష్ రెడ్డి చే భారీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కృష్ణాష్టమి జయంతి మహోత్సవం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు24):పట్టణంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు 25, 26 తేదీలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు దేవస్థాన అధ్యక్షులు ఒబినబోయిన వెంకటయ్య తెలిపారు. 25 ఆదివారం ఉదయం విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ , ధ్వజారోహణ, బలిహరణం, తీర్థ ప్రసాద గోష్ఠి, 26 న సోమవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 7 గంటలకు అభిషేకం, 8 గంటలకు బాలకృష్ణ అష్టక హవనము,10 గంటలకు కళ్యాణ మహోత్సవం, 12:30 గంటలకు లఘు పూర్ణాహుతి, మధ్యాహ్నం ఒంటి గంటకి అన్నదాన కార్యక్రమము, సాయంకాలం 3 గంటలకు ఉట్టి మహోత్సవము, సాయంకాలం 4 గంటలకు లడ్డు వేలం పాట, 6 గంటల నుండి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని, 27 న శుక్రవారం సుప్రభాత సేవ, శాత్తుమురై తీర్థ ప్రసాద గోష్ఠి , శ్రీ సుదర్శన హవనము, శ్రీ మహా పూర్ణాహుతి ,కుంకుమార్చన కనుక పై మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలకార్యక్రమాలలో భక్తులందరూ యావన్మంది విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు గైకొని, కరుణా కటాక్షాలు పొందాలని దేవస్థాన అధ్యక్షులు ఓ. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి చల్లా.రమేష్, పాలకమండలి సభ్యులు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# రైతులు తప్పక ఇ- పంట నమోదు చేయించుకోవాలి



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్టు24): మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయి శనివారం మద్దలకట్ట సానికవరం, బిచెర్లోపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఈ పంట నమోదు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పంట వేయగానే గ్రామ వ్యవసాయ సహాయకులకి తెలియజేసి మీ పొలం చూపించుకొని ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకుంటే మాత్రమే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వర్తిస్తుందని, ఇన్పుట్ సబ్సిడీ రావడం జరుగుతుందని రైతులకు సూచించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గల రైతులు పంట వేసిన ప్రతి ఒక్క రైతు కూడా నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, లాలా రవి,శిరీషా లు కొంతమంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన బీజేపి నాయకులు



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్టు24): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల ఎస్సీ వసతి గృహాన్ని మార్కాపురం బిజెపి ఇంచార్జీ పీవి కృష్ణారావు శనివారం సందర్శించి హాస్టల్ లో ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు చదువు కుంటే ఎంత గొప్పవారు అవుతారో వసతి గృహం లో చదివి గొప్పవారు అయిన వారి గురించి తెలియజేశారు.అనంతరం వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయ లేవో విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపి యువజన కార్యదర్శి మాతిరెడ్డి ఓబుల్ రెడ్డి,తర్లుపాడు బీజేపీ మండల అధ్యక్షులు గాయం లక్ష్మీ నారాయణ,హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరరెడ్డి, వాచ్మెన్ వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.



## ఓం సాయి వికాస్ విద్యానికేతన్ లో

# కృష్ణాష్టమి వేడుకలు




అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు24): పట్టణంలోని ఓం సాయి వికాస్ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ ఈ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ వై. చలమయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలతో కృష్ణుడు, రాధ,గోపికల వేషాలు వేయించి తల్లిదండ్రుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రుల సహాయ సహకారాలతో ఉట్టి కొట్టించారు. పిల్లలను అందంగా తయారు చేసిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి కార్యక్రమాలలో పిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు తల్లిదండ్రులు వారి సంతోషాన్ని వెలిబుచ్చారు.

## జూనియర్ డాక్టర్ అత్యాచారం...

# హత్య సంఘటన పై బార్ అసోసియేషన్ నిరసన




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు24): పట్టణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషశయనరెడ్డి ఆధ్వర్యంలో కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య సంఘటన పై నిరసనగా ర్యాలీ నిర్వహించి గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు.అనంతరం డాక్టర్ ఆసియా మాట్లాడుతూ కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని, డాక్టర్ల వృత్తి ఎంతో విలువైనదని కరోనా సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణాలను కాపాడారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని, అత్యాచారం హత్య చేసిన వారి కేసుపై త్వరగా దర్యాప్తు జరిపించి ప్రేమేయం ఉన్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలనిఅన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషశయనా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని వైద్యులకు తగు రక్షణ కల్పించాలని, జరిగిన ఘటనపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసిందని ఇలాంటివి పునరావృతం కాకుండా వారిపై కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు లాయర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ బలరామ జయంతి సందర్భంగా పశుపోషకులకు సన్మానం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు24): బలరామ జయంతి సందర్భంగా పశుపోషకులను ఘనంగా సన్మానించారు. శుక్ర వారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయంలో పశుపోషణకు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ గోమాతను సకలదేవతా స్వరూపంగా పూజించడం భారతదేశం గొప్పతనమన్నారు. గోమాతలో మూడు పుణ్య నదులు అంతర్లీనంగా ఉంటాయని స్కందపురాణంలో చెప్పబడిందన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న గోవులు,వృషభ రాజములకు అరటి పండ్లు, ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వ య కమిటీ అధ్యక్షులు చేరెడ్డి ఎర్రారెడ్డి, రమణ, శివపురం మురళి, వాడకట్టు శ్రీహరి, పలువురు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు

# నడిపితే జైలు శిక్ష



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు24):గిద్దలూరు పట్టణ వైయస్సార్ సెంటర్లో వాహన దారులకు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ హెల్మెట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా, జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తప్ప కుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అర్బన్ సీఐ సురేష్ హెచ్చరించారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth

25 ఆదివారం , ఆగస్టు 2024

## సబ్ జైలు ను సందర్శించిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు24): అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యం. బాలాజీ శనివారం మార్కాపురం సబ్ జైల్ ను తనిఖీ చేశారు. ముందుగా కోర్టు హాల్లో సెప్టెంబర్ 14న నిర్వహించబోవు జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీసు అధికారులతో ఆయన సమావేశమై జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలనే విషయాన్ని చర్చించారు. అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మార్కాపురం సబ్ జైల్ ను సందర్శించారు. ముద్దాయిల బాగోగుల గురించి సబ్ జైలు సూపరిన్టెండెంట్ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. అవకాశం ఉన్న వారికి బెయిల్ మంజూరు చేసే విషయాన్ని చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవకుడు షేక్ భాషా, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులను కలిసిన పొదిలి సీఐ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు24): పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పొదిలి సీఐ టి. వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొదిలి సర్కిల్ పరిధిలో ఉన్న గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)